# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 08.08.2025 | 24 క్యారెట్లు 10,255.00 | కిలో వెండి 1,27,000 | 33 °C | సంపుటి:3 | సంచిక:221

www.vishalabharati.com


## గువ్వల బాలరాజుపై బీజేపీపై హుకుం..!



- బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా
- త్వరలోనే ఆయన బీజేపీలో చేరుతారని ప్రచారం
- మరికొందరు నేతలు కూడా కాషాయ పార్టీలో చేరుతారని అంటున్నారు
- దీనిని బీజేపీ నేతలు తీవ్రంగా అడ్డుకుంటున్నట్లు తెలుస్తోంది
- గతంలో బాలరాజు బీజేపీ నేతలపై నోరు పారేసుకున్నారు
- బీజేపీ హైకమాండ్ మాత్రం బాలరాజును చేర్చుకునేందుకు ఆసక్తి

2 లో



## మునిగిన హైదరాబాద్

- హైదరాబాద్ లో ఇవాళ ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది
- భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి
- క్రమంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది
- జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, ఎల్బీనగర్ లో కుండపోత వర్షం
- హైదరాబాద్ లో "క్లౌడ్ బరస్ట్" ఏర్పడినట్లు అధికారుల అభిప్రాయం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్ లో ఇవాళ ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఎక్కడికక్కడ వాహనాలు ఆగిన క్రమంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, ఎల్బీనగర్, నాగోల్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్ మెట్ వంటి ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. ఇక పంజాగుట్ట, ఐకియా, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట్, అత్తాపూర్ ప్రాంతాల్లో వర్ష బీభత్సం కారణంగా ట్రాఫిక్ చాలా నెమ్మదిగా సాగింది. పాతబస్తీలోని సంతోష్ నగర్, చాంద్రాయణగుట్ట, సికింద్రాబాద్, కంటోన్మెంట్ లోని లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే తెలంగాణలోని హైదరాబాద్‌లో "క్లౌడ్ బరస్ట్" ఏర్పడినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో మరో గంటలో 80 నుంచి 100 ఎంఎం ల భారీ వర్షంతో పాటు వరదలు నమోదు అవుతాయని ..మిగతా 2 లో

## రేషన్ కార్డుల పంపిణీలో గందరగోళం

- రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోంది
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఫైటింగ్‌కు దిగుతున్నారు
- రాష్ట్రంలో ఏదో చోట ఏదో రగడ సాగుతోంది
- కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో గందరగోళం నెలకొంది
- శ్యాం నాయక్, ఎమ్మెల్యే కోవలక్ష్మి మధ్య మాట మాట పెరిగింది
- ఎమ్మెల్యే కోవలక్ష్మీ వాటర్ బాటిల్ విసిరేసింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోంది. దీన్ని వేదికగా చేసుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఫైటింగ్‌కు దిగుతున్నారు. రాష్ట్రంలో ఏదో చోట ఏదో రగడ సాగుతోంది.మొన్న మహేశ్వరంలో గొడవ జరిగితే ఇవాళ కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో గందరగోళం నెలకొంది. దీనిపై బీఆర్ఎస్ ఫైర్

..మిగతా 2 లో



## అధికారంలోకి వస్తాం.. ఆ అధికారుల భరతం పడతాం: కేటీఆర్

- కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని కేటీఆర్ ఆరోపించారు
- తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు
- ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి ఎలాంటి ఫలితాలు సాధించలేదన్నారు
- రైతుబంధు పథకాన్ని నిలిపివేయడానికి కాంగ్రెస్ కేబినెట్‌లో చర్చలు
- కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు నిలిచిపోతుందని కేసీఆర్ గతంలోనే చెప్పారు
- కాంగ్రెస్ చెప్పే 42 శాతం కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇస్తామని హామీ



2 లో

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని.. ఇచ్చిన హామీలను విస్మరించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఫలితాలు సాధించలేకపోయారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుబంధు పథకాన్ని నిలిపివేయడానికి కాంగ్రెస్ కేబినెట్‌లో చర్చలు జరిపారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు నిలిచిపోతుందని కేసీఆర్ గతంలోనే చెప్పారని ఆయన గుర్తు చేశారు.



## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

### రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారు

- మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరం
- తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉంది
- రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారు
- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం
- ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు
- రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. నిన్న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అయితే నిన్న మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గురువారం మీడియాతో మాట్లాడారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
08.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily






# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది : రేవంత్ రెడ్డి

- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారు
- మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరం
- తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉంది
- రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారు
- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం
- ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు
- రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు



**బీజేపీ అడ్డుకుంటుంది...**

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

**కులగణన వివరణ..**

కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని బీఆర్ఎస్ చట్టం చేసిందని, బీఆర్ఎస్ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

**మద్దతుకు ధన్యవాదాలు..**

నిన్నటి ధర్నాకు 100 మందికిపైగా ఎంపీలు మద్దతు ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే.. ధర్నాకు మద్దతు తెలిపిన డీఎంకే, ఎన్సీపీ ఎస్పీ ఇతర పార్టీల నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అందరూ జంతర్ మంతర్ నిరసన కార్యక్రమంలో కులాలకు అతీతంగా పాల్గొన్నాపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు.

**కిషన్ రెడ్డికి కౌంటర్..**

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# మునిగిన హైదరాబాద్

- హైదరాబాద్ లో ఇవాళ ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది
- భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి
- క్రమంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది
- జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, ఎల్బీనగర్ లో కుండపోత వర్షం
- హైదరాబాద్ లో "క్లౌడ్ బరస్ట్" ఏర్పడినట్లు అధికారుల అభిప్రాయం



**(మొదటి పేజీ తరువాయి)**

పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన భీకర వర్షం నమోదు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆకస్మిక వర్షాలకు హైదరాబాద్ చుట్టుపక్కల చెరువులు పూర్తిగా నిండిపోయిన నేపథ్యంలో వరదలు వ్యాపించే ప్రమాదం ఉందని అంచనా వేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

మరోవైపు సీఎస్, డీజీపీ, హైడ్రా కమిషనర్ కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేశారు. భారీ వర్ష సూచనపై ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు సీఎం రేవంత్. విపత్తు నిర్వహణ బృందాలను సంసిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 2 రోజులపాటు రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు కురుస్తాయన్న సంకేతాల నేపథ్యంలో.. అన్ని శాఖల అధికారులతో పరిస్థితి సమీక్షించాలని జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ లో అర్ధరాత్రి వర్షాలు కారణంగా అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. హైదరాబాద్ లో ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఇక హైదరాబాద్ సిటీలో పెనుగాలులతో కుండ పోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం నమోదవుతోంది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఉత్తరాఖండ్ లో ఆకస్మిక వరదలకు క్లౌడ్ బరస్ట్ కారణం కావడంతో హైదరాబాద్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.





## కిండర్ క్లేలో రక్షా బంధన్

**హైదరాబాద్, విశాలభారతి:** భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను చాటేవి పర్వదినాలు. వాటి ప్రాశస్త్యాన్ని చిన్నారులకు వివరించేందుకు కొత్తపేట కిండర్ క్లే పాఠశాల లో ప్రత్యేకంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోదర భావాన్ని పెంపొందించే రాఖీ పండుగను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టగా వారు బహుమతులు ఇచ్చారు. ఈ రక్షా బంధన కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గువ్వల బాలరాజుపై బీజేపీపై హుకుం..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గుడ్ బై చెప్పారు. త్వరలోనే ఆయన బీజేపీలో చేరుతారని ప్రచారం సాగుతోంది. ఆయనతో పాటు మరికొందరు నేతలు కూడా కాషాయ పార్టీలో చేరుతారని అంటున్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరికను కొందరు బీజేపీ నేతలు తీవ్రంగా అడ్డుకుంటున్నట్టు తెలుస్తోంది. గతంలో గువ్వల బాలరాజు వ్యవహారాన్ని పార్టీ పెద్దలకు గుర్తు చేసినట్టు టాక్. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండగా.. గువ్వల బాలరాజు బీజేపీ నేతలపై నోరు పారేసుకున్నారు. బండి సంజయ్ లాంటి లీడర్లపై అనుచిత కామెంట్స్ చేశారు. అలాంటి నేతను ఇప్పుడు పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అయితే బీజేపీ హైకమాండ్ మాత్రం.. గువ్వల బాలరాజును చేర్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన గువ్వల బాలరాజు. 2009లో మొదటిసారి నాగర్ కర్నూలు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట ఎమ్మెల్యేగా రెండుసార్లు విజయం సాధించారు.

రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాక ప్రభుత్వ విప్ పదవి దక్కింది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సీటు ఆశించిన గువ్వల బాలరాజును పక్కనపెట్టిన కేసీఆర్.. ఆర్ఎస్ ప్రవీణ్‌ను బీఆర్ఎస్‌లో చేర్చుకుని.. టికెట్ ఇచ్చారు. దాంతో పార్టీలో తనకు పూర్తిగా కేసీఆర్ ప్రాధాన్యత తగ్గడంతోనే గువ్వల బాలరాజు పార్టీకి రాజీనామా చేశారనే టాక్ వినిపిస్తోంది. అయితే ఇప్పుడు గువ్వల బాలరాజు వెంట మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది.

అయితే గువ్వల బాలరాజు చేరికపై రాష్ట్ర బీజేపీ నేతలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తోంది. కానీ పార్టీ హైకమాండ్ మాత్రం మొయినాబాద్ ఫామ్ హౌస్ కేసు విషయంలో, ఢిల్లీ పెద్దలు బాలరాజుకి సపోర్ట్ చేస్తున్నారని అంటున్నారు. మరోవైపు అచ్చంపేట నియోజకవర్గంలో కీలకంగా ఉన్న మాజీ మంత్రి పి. రాములు సైతం తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్టు తెలుస్తోంది. గువ్వల బాలరాజు కాషాయ పార్టీలో చేరకుండా అడ్డుకునే ప్రయత్నాల్లో ఆయన ఉన్నారు. గతంలో గువ్వలకు రాములుకు అస్సలు పడేది కాదు.. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేయకున్న భగ్గుమనేది.

ఈ నేపథ్యంలో రాములు, తన కొడుకు రాజకీయ భవిష్యత్తుపై టెన్షన్ పడుతున్నట్టు తెలుస్తోంది. అయితే గువ్వల బాలరాజుతో పాటు.. మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు పార్టీ మారితే అక్కడ పరిస్థితులు ఎలా ఉంటాయనేది కూడా ఉత్కంఠగా మారింది.

ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ పార్టీ నేతలు మాత్రం గువ్వల బాలరాజు పార్టీలో నుంచి బయటకు వెళ్లాలని బలంగా కోరుకుంటున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా కేటీఆర్ లాంటి లీడరే గువ్వలను పార్టీలో నుంచి ఎప్పుడు బయటకు వెళ్తారా అని ఎదురుచూస్తున్నారట. గతంలో ఫామ్‌కేసు వ్యవహారంలో గువ్వల బాలరాజు తీరుతో బీఆర్స్ పార్టీకి ఎక్కువ డ్యామేజ్ జరిగిందని కేటీఆర్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.

మరోవైపు గువ్వల బాలరాజు బీఆర్ఎస్ పార్టీని వీడిన నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. ఇప్పటికే నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన ఓ సీనియర్ నేతలో మంతనాలు జరిపిన ట్టు సమాచారం. ప్రస్తుతం నాగర్ కర్నూల్ నియో జకవర్గంలో కీలకంగా ఉన్న ఓ నేత కుమారుడినీ బీఆర్ఎస్‌లో పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించినట్టు తెలుస్తోంది. మొత్తంగా గువ్వల బాలరాజు పొలిటికల్ లైఫ్ ఎటుకాకుండా పోయిందనే చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మల్లం వెంకటేశం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మల్లం వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి మల్లం వెంకటేశంకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.దిలీప్ రావ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సావోజు శృతి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీలో గందరగోళం

**(మొదటి పేజీ తరువాయి)**

అవుతోంది. అధికార పార్టీ ఎక్కడా ప్రోటోకాల్ పాటించడం లేదని మండిపడుతోంది. అనవసరమైన విమర్శలు చేస్తూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని అంటున్నారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ రేషన్ కార్డుల పంపిణీకి ఎమ్మెల్యే కోవలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు రాలేదని అనగా.. ఎమ్మెల్యే ఒక అధికారిగా అలా మాట్లాడవద్దని వారించారు. అలా మొదలైన వివాదం చివరకు ఘర్షణకు దారి తీసింది.

ఎమ్మెల్యే కోవలక్ష్మీ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులను చెప్పారు. ఆమెను ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ అడ్డుకున్నారు. గత ప్రభుత్వ విషయాలు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. దీంతో శ్యాం నాయక్, ఎమ్మెల్యే కోవలక్ష్మి మధ్య మాట మాట పెరిగి రసాబాసకు దారి తీసింది. ఇద్దరి మధ్య మాటలు యుద్ధం జరిగింది. ఈ క్రమంలో శ్యాం నాయక్‌ను ఎమ్మెల్యే కోవలక్ష్మీ ,వాటర్ బాటిల్‌తో కొట్టే వరకు వెళ్ళింది.

కంగుతన్న శ్యాంనాయక్, ఆయన అనుచరులు ఎమ్మెల్యేను అడ్డుకునేందుకు యత్నించారు. ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా శ్యాం నాయక్ అనుచరులు నినాదాలు చేశారు. శ్యాంనాయక్ మాట్లాడుతూ.. తనపై బాటిల్‌తో దాడి చేయడం సరికాదని, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉండటం దురదృష్టకరమన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం ఆమెతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు.

శ్యాంనాయక్ ఆరోపణలై ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ఘాటుగా స్పందించారు. ఎలాంటి ప్రొటోకాల్ లేని వ్యక్తి కాంగ్రెస్ నాయకుడు శ్యాం నాయక్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసీ మహిళ అని చూడకుండా కిరాయి మనుషులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. ఇలాంటి వారికి కాంగ్రెస్ అధిష్ఠానం బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కూడా ఇలాంటి ఘటన జరిగింది. బాలాపూర్ మండలంలో రేషన్ కార్డుల పంపిణీలో ఈ ఘటన జరిగింది. మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్న కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డితోపాటు బీఆర్ఎస్ నేతలు చాలా మంది పాల్గొన్నారు. వాళ్లెవ్వరి విషయంలో కూడా ప్రోటోకాల్ పాటించలేదని సబితా ఇంద్రారెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌లో ఎలాంటి పదవులు లేని వాళ్లకు మర్యాదులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఎక్కడ కూడా కాంగ్రెస్ పాలనలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని బీఆర్ఎస్ నేతలను అవమానిస్తున్నారని గులాబీ నాయకులు మండిపడుతున్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తమ ప్రాంతంలో జరిగే అధికారిక కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు మాదిరిగా చేయం ఏంటని నిలదీస్తున్నారు. కేసులు పెట్టడం నుంచి ప్రోటోకాల్ ఉల్లంఘనల వరకు అన్నింటినీ ప్రజలు చూస్తున్నారని కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ పార్టీ హెచ్చరిస్తోంది.



# అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**కురబి, విశాలభారతి:** కురవి మేజర్ గ్రామపంచాయతీలో 6వ, అంగన్వాడీ సెంటర్ ఏడబ్ల్యూసి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పిల్లలతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించిన్నారు. తల్లిబిడ్డ రూపాన్ని రంగురంగుల ముగ్గులతో చిత్రికరించి వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిస్ సూపర్వైజర్ ఎం.రమణ మాట్లాడుతూ..తల్లిపాలు శిశుకు ప్రకృతి సహజ సిద్ధమైనవి సురక్షితమైనవి పోష్టికరమైనవే కాక సంపూర్ణ ఆహారం అమృత తుల్యమైన ఆంటీ బాడీస్ పనిచేసే శిశువుకు అన్ని రోగాలను నుండి పోరాడే శక్తినిఇస్తుందన్నారు.ముర్రుపాలులలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది,మెదడు చురుగ్గా పనిచేస్తుంది,బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు ఇవ్వాలి,తల్లిపాల సులభంగా జీర్ణమై బిడ్డకు చక్కటి శారీరక మానసిక సాంఘిక ఆరోగ్య అభివృద్ధి తల్లి పాలు గట్టి పునాదులు వేస్తుందని అన్నారు.తల్లి శరీరంలోని ప్రమాదకర బ్యాక్టీరియా బిడ్డ శరీరంలోకి చేరిన కీడు చేయకుండా తల్లిపాలు నిరోధిస్తాయని తెలిపారు.తల్లిపాలలో ఉన్న ప్రోటీన్స్ ఫ్యాట్ కాలుష్యం తొందరగా గ్రహించబడి శిష్యులను విరోచనాలు నిమోనియా నుండి రక్షిస్తాయని వివరించారు.సంపూర్ణ మానసిక వికాసానికి గాను రెండేళ్ల వయసు వచ్చే వరకుపిల్లలకు తల్లిపాలు తాగించాలి,చిన్నారుల తల్లిదండ్రులు క్రమంగా తప్పకుండా పాలు పట్టించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటీ, ఎస్.ఉమా, అరుణ, భద్రకాళి,జ్యోతి, శ్రీలక్ష్మి, సుజాత,కవిత, వసంత, ఆశ వర్కర్, పిల్లలతల్లులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తాం.. ఆ అధికారుల

# భరతం పడతాం: కేటీఆర్

పరిగి నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము సామాజిక న్యాయం పాటిస్తామని.. కాంగ్రెస్ చెప్పే 42 శాతం కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇస్తామని హామీ ఇచ్చారు. చేతిలో ఉన్న బీసీ సబ్ ప్లాన్ ను ఎందుకు అమలు చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2016-2023 మధ్య 6,47,479 రేషన్ కార్డులు పంపిణీ చేసినప్పటికీ.. కాంగ్రెస్ అధికారులు దీనిని దాచిపెట్టి.. గత ప్రభుత్వం ఏమీ చేయలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు ఇలాంటి అధికారుల హిసాబ్ కితాబ్ సరిచేస్తామని కేటీఆర్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై ఐఏఎస్, ఐపీఎస్ అసోసియేషన్లు అభ్యంతరం వ్యక్తం చేసి, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి.

బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అవుతుందని జరుగుతున్న ప్రచారాన్ని కేటీఆర్ ఖండించారు. బీజేపీలోకి విలీనం కావాల్సిన అవసరం తమ పార్టీకి లేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని.. కాంగ్రెస్, బీజేపీలకు తాము ధీటైన పోటీ ఇస్తామని చెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువచ్చి, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం
08.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**రాజేంద్రనగర్, విశాలభారతి :**
ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పట్టణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. మొత్తం రూ 48,05,568/- విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన బిఆర్ఎస్ నాయకులు దండెం రాం రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
తుర్కయంజాల్ లోని పరిణయ కన్వెన్షన్ హాల్లో జరగనున్న దండెం నరసింహారెడ్డి పెద్ద కుమారుడు అఖిల్ రెడ్డి రుచితారెడ్డిల వివాహానికి హాజరుకావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తోపాటు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి తన అన్న కుమారుడి వివాహనికి హాజరుకావాలని వివాహ పత్రికను అందజేయడం జరిగిందని ఇబ్రహీంపట్నం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దండెం రామ్ రెడ్డి తెలిపారు.



## విద్యార్థులు దశ నుంచే సమాజం పట్ల అవగాహన ఉండాలి

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలం కేంద్రంలోని చౌటుప్పల్ పురపాలక సంఘం సౌజన్యంతో త్రినిటీ విద్యార్థులు పట్టణంలో పచ్చదనంతో వెళ్ళు విరియాలని సదుద్దేశంతో స్థానిక టీఎస్ ఆర్టీసీ ప్రాంగణం నందు వేల మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీ శైలం గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తదనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఈ దశ నుంచే సమాజం పట్ల అవగాహన, బాధ్యత కలిగి ఉండాలని, చెట్ల పెంపకంలో మెలకువలు నేర్పడం త్రినిటీ విద్యాసంస్థకి సాటి ఎవరూ లేరని అని ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బస్టాండ్ ఇన్చార్జ్ టిఎస్ ఆర్టిసి అధికారులు, పట్టణ ప్రముఖులు విద్యార్థినీ, విద్యార్థులు త్రినిటీ సంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు, ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.



## ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్ సమాజం పట్ల అవగాహన ఉండాలి

### ప్రయోగాత్మకంగా బాలానగర్ పిఎస్ లో అమలు

**కూకట్ పల్లి, విశాలభారతి:**
కూకట్ పల్లి, విశాలభారతి: సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) కోసం ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి వెళ్లి వాటిని గురువారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన అవసరం లేకుండా చూసేందుకు వయవృద్ధుల, వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఎఫ్ఐఆర్ నమోదుచేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తుంగతుర్తి, విశాలభారతి:**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో చెందిన తడకమళ్ళ రాములమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ మూడు సంవత్సరాల క్రితం మృతి చెందాగా ఇటీవల తడకమల వెంకన్న అనారోగ్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా దిక్కుతోచని పరిస్థితులు ఉన్నవారికి గురువారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 5400 రూపాయలు మరియు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్, సాయిబాబు, శ్రీనివాస్, అజిత్, మనోజ్, శివాజీ, శరత్, మనోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాల వారోత్సవాలు



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం కామారెడ్డి గూడెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. సావిత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలి .ముర్రు పాలను పిండి పారేయకండి ,చిక్కగా పసుపు రంగులో ఉండే ముర్రు పాలు బిడ్డకు సంజీవినిలా పనిచేస్తుంది. ఈ పాలు పట్టడం వలన బిడ్డ రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఆరు నెలల బిడ్డ వరకు కేవలం తల్లి పాలు పట్టించాలి, ఇతర పాలు ఏవి ఇవ్వకూడదన్నారు. తదనంతరం కొత్తగా చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఇందులో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి వివరించారు. బాల్య వివాహాలు చేయకూడదు చేస్తే జరిగే పిల్లలు బలంగా పుట్టకపోవడం మరియు తల్లి అనారోగ్యంతో అతి తొందరగా క్షమించడం కుటుంబ పోషణ గురించి కూడా అవగాహన లేకుండా పోతుంది. ఇంకా ఎన్నో అనర్థాలకు గురి అవుతారు, ఒకవేళ జరిపించిన కూడా శిక్ష అర్హులు అవుతారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంది అని తెలిసిన వెంటనే 1098 నం”కు ఫోన్ చేసి తెలుపగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు కేంద్ర నిర్మల రాములమ్మ ఆశా వర్కర్స్ రమణ మరియు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## కమిషనర్‌కి వినతి పత్రం అందజేసిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్లోని వివిధ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణమునకు నిధుల కోసం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హయత్ నగర్ డివిజన్ నగర్ శివారు లో ఉండడం వల్ల కాలక్రమమైన నిత్యం అనేకమైన నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, శివారు కాలనీలో ప్రజలు కనీస మౌనిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కమిషనర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది అని తెలిపారు.

## బీసీ సెల్‌ను ప్రారంభించనున్న పొన్నం





**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బీసీ సెల్ ను రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. రాజేంద్రనగర్ లోని పరిపాలన భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సెల్ కార్యాలయాన్ని మంత్రి లాంచనంగా ప్రారంభిస్తారు. ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయ పాలక మండలి సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సెల్ తరహాలో యూజీసీ మార్గదర్శకాలను అనుసరించి బీసీ సెల్ ను ఏర్పాటు చేయడానికి పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించిందని ఉపకులపతి వివరించారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన, బోధనేతర బీసీ ఉద్యోగులు, విశ్వవిద్యాలయంలో చదువుతోన్న బీసీ విద్యార్థుల సంక్షేమం కోసం ఈ సెల్ పనిచేయనుందని చెప్పారు. విద్యా, ఉద్యోగాలలో బీసీ ల వాటాను సక్రమంగా పాటించేలా చూడటం, వాటా ప్రకారం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం, ప్రవేశాలలో కచ్చితంగా బీసీ రిజర్వేషన్లు అమలయ్యేలా ఈ విభాగం పర్యవేక్షించనుందన్నారు. నూతనంగా ఏర్పాటైన బీసీ సెల్ కు ప్రొఫెసర్ స్థాయి అధికారి సిహెచ్ దామోదర రాజుని ఆఫీసర్ ఇన్ ఇన్చార్జిగా నియమిస్తూ విశ్వవిద్యాలయం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో ఇదివరకే బీసీ సెల్ ఏర్పాటు చేశారని అదే తరహాలో జయశంకర్ విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగిందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు. శుక్రవారం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులతోనూ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అవుతారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో చేపట్టే ప్రవేశాలు, నియామకాలు, పదోన్నతులలో సామాజిక న్యాయం ను పాటించేందుకు ఈ సెల్ దోహదం చేస్తుందన్నారు.

## ఆలయ భూములను పరిరక్షించాలి



**తొర్రూరు, విశాలభారతి:**
తొర్రూరు పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిని పరిరక్షించాలని ఆలయ అర్చకులు అలహరి శ్యాంసుందరాచార్యులు కోరారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో శ్యాం సుందరాచార్యులు మాట్లాడారు. 130 సర్వే నెంబర్ లో గల వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన భూములు పలువురు ఆక్రమించి దానిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. 50 ఇండ్ల వరకు అక్రమంగా నిర్మించుకున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆక్రమణలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేవాలయ భూమిలో పురపాలక అధికారులు సంత నిర్వహిస్తున్నారని, డీసీఎంలు నిలుపుతున్నారని, పట్టణ ప్రకృతి వనాలు నిర్మించారని, వీటిని నిర్వహిస్తున్న వారు ఎలాంటి రుసుము దేవాదాయ శాఖకు చెల్లించడం లేదన్నారు. తాను వంశపారంపర్యంగా వేణుగోపాలస్వామి దేవాలయ అర్చకుడిగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తున్నానని గుర్తు చేశారు. ధూప దీప నైవేద్యాలు సొంత ఖర్చులతో చేపడుతున్నానని తెలిపారు.

గతంలో తాను దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యమన్నారు. అన్యాక్రాంతమవుతున్న దేవాలయ భూమిలో వేణుగోపాల స్వామి ఆలయం నిర్మించాలని, కళ్యాణ మండపాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మించాలని కోరారు. దాంతోపాటు పట్టణంలోని శివాలయం కు సంబంధించిన 30 ఎకరాల భూమిని సైతం కాపాడాలని కోరారు. దేవాలయ భూముల ఆక్రమణలపై మంత్రి కొండా సురేఖను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ఆలయ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోవర్ధనం రాము, స్థానికులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు



**తుంగతుర్తి, విశాలభారతి:**
ప్రభుత్వ దావాఖానకు వచ్చిన రోగులకు డాక్టర్లు, సిబ్బంది అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డును పరిశీలించి, ఎక్స్ రే మిషన్, డెంటల్, ల్యాబ్ లను పరిశీలించి రోగులతో మమేకమై మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఏరియా దవాఖాలను పరిశీలించారు. దవాఖానాలో చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుంగతుర్తి ఎస్సీ కాలనీలోని దళిత కుటుంబం తడకమళ్ళ వెంకన్న ఈ మధ్యకాలంలోనే అనారోగ్యంతో మృతి చెందాడు. గతంలో తల్లి క్యాన్సర్ వ్యాధితో మృతి చెందింది. దీనితో ఇరువురు బిడ్డలు అనాధ అయ్యారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కట్టుకుంటే ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. గ్రామపంచాయతీలో నెలకొలనుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేసి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషు కుమార్ ప్రభుత్వ డాక్టర్ సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, డాక్టర్ వీణ, డాక్టర్ రాజు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

vishalabharathi Telugu Daily

విశాలభారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం
08.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, విశాలభారతి:**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ కాలనీ మరియు బాబా నగర్ కాలనీలో సుమారు 51 లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ఎస్వీ నగర్ లో పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఇంజినీరింగ్ అధికారులకు భూగర్భ డ్రైనేజి చాంబర్లు ఏర్పాటులో మరియు వర్షపు నీరు నిలువకుండా తగిన చర్యలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎం సి, కాప్రా సర్కిల్ డి ఈ రూపా, ఏఈ శ్రవంతి స్థానిక కాలనీ వాసులు అధ్యక్షుడు నెమలి రవి, వేల్పుల వెంకటేష్, సనాల రవి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, భూమండ్ల శ్రీశైలం, రాపోలు శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.



# కాప్రా డివిజన్‌లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా, విశాలభారతి:**
కాప్రా డివిజన్ పరిధిలో అధికారులతో కలిసి జరుగుతున్న అభివృద్ధి పనులను అలాగే ఒక కోటి 20 లక్షల రూపాయలతో ఎల్లారెడ్డి గూడ లో నిర్మాణం అవుతున్న స్టోర్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను అలాగే జనప్రియ కట్ట మైసమ్మ రోడ్ పూర్తిగా దెబ్బ తినడంతో ఆ దారిని ఉపయోగించే ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నారు ఎన్నారై కాలనీ లో 56 లక్షల రూపాయలతో నిర్మాణం అవుతున్న సి సి రోడ్ పనులను 40 లక్షల రూపాయలతో సాకేత్ కాలనీ లో నిర్మాణం అవుతున్న స్టోర్మ్ వాటర్ డ్రైన్, రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**మహబూబాబాద్, విశాలభారతి:**
జిల్లా ముత్యాలమ్మ గూడెంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. గురువారం ఈ ప్లాంట్‌ను ప్రధానోపాధ్యాయురాలు ధారావత్ కోటేశ్వరి ప్రారంభించారు. ఈ ఏర్పాట్లు డిప్యూటీ డైరెక్టర్ దేశి రామ్ నాయక్ ఆదేశాలతో పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ జయసుధ, ఉపాధ్యాయులు భరత్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. బాలికలు ఎంతో ఆనందంతో స్వచ్ఛమైన నీటిని పొందుతూ "ఇదొక మంచి బహుమతి" అని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ తీసుకున్న ప్రజానుకూల నిర్ణయాల్లో ఒకటిగా నిలిచిందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం మెరుగుపడటమే కాదు, విద్యాభ్యాసంలో వారు మరింత ముందుకు సాగే మార్గం ఇది అని పలువురు పేర్కొన్నారు.

# ట్రెయిన్ ట్రస్ట్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన యువతకు, వికలాంగులకు సాధికారత కోసం ట్రెయిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రం,హయత్‌నగర్ మదర్ డైరీ రోడ్డు నయారా పెట్రోల్ పంపు వెనుక భాగంలో ప్రారంభమైన ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి మాట్లాడుతూ... వికలాంగులకు ఆర్థికంగా వెనుకబడిన యువతులకు ఆర్థిక చేయుతనిచ్చేందుకు స్థానికంగా ఉపాధి ఆధారిత శిక్షణ కేంద్రం ఎర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అని తెలిపారు.దాదాపు 45 రోజుల శిక్షణ కార్యక్రమం అనంతరం వారికి మరిన్ని ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి అని అన్నారు.ఇట్టి శిక్షణ కాలంలో వారికి ఉచిత భోజనంతో పాటు విడిది కూడా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.అనంతరం వీరికి విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని అన్నారు.ఇట్టి ట్రస్ట్ సభ్యులకు ఎల్లప్పుడూ నా యొక్క సంపూర్ణ మద్దతు వుంటుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ట్రెయిన్ ట్రస్ట్ సీ.ఈ.ఓ. అమిషా ప్రభు, సురేష్, పవన్, సత్యంచారి, ప్రతిక్ పలువురు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, శిక్షణ పొందుతున్న విద్యార్థులతోపాటు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**చౌటుప్పల్, విశాల భారతి:**
పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ క్లాత్ మరియు రెడీమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే చేనేత కళాకారులకు జోహార్లు తెలియజేయడము జరిగినది.తదనంతరం ఆ సంగం అధ్యక్షులు కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ చేనేత వస్త్రం ధరించండి,చేనేత కళాకారులను ప్రోత్సహించండి అని అయిన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్,కోశాధికారి మసరం యాదగిరి,రీసెంట్ చంద్రారెడ్డి స్వామి,తడక నరసింహ,జిల్లా బిక్షం,కర్ణాటక,పిల్లలమర్రి అశోక్,గోశిక కరుణాకర్,విడం కైలాసం,ఉన్న రామకృష్ణ,బాష్పాల జగదీష్,గంజి రవి,గోశిక రవి,లోక విష్ణు,రావుల ముత్యాలు,వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందు దేవాలయాలపై కక్ష సాధింపు ఎంత వరకు సమంజసం

- ముందస్తు సమాచారం లేకుండా జాతీయ రహదారి విస్తరణ పనుల పేరుతో
- అధికారులు దేవాలయనికి మార్కింగ్

ఆలయ ప్రాంగణంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో చేరి నిరసన వ్యక్తం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ లోని తొర్రూర్ ఎక్స్ రోడ్ సమీపంలో గల శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత స్వామి శివాలయంపై జాతీయ రహదారి విస్తరణ పనుల పేరుతో అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మేజర్‌మెంట్ చేసి, మార్కింగ్ వేసిన ఘటన భక్తుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో చేరి నిరసన వ్యక్తం చేశారు. నేషనల్ హైవే అధికారులు దేవాలయ స్థలాన్ని కూల్చివేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని భక్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు,అయితే ఇంతకాలంగా భక్తుల ఆరాధనకు కేంద్రంగా నిలిచిన ఈ ఆలయాన్ని తొలగించడాన్ని భక్తులు తీవ్రంగా ఖండించారు. ఈ ఆలయంలో గత నాలుగు దశాబ్దాలుగా నిరంతరంగా పూజలు జరుగుతున్నాయి. ఇది కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదు, భక్తుల విశ్వాసానికి చిహ్నం. ఇలాంటి పవిత్ర స్థలంపై ముందస్తు సమాచారం లేకుండా అధికారుల తీరును నిరసిస్తున్నాం అని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

హిందూ ఆలయాలపై కక్షతీర్చుకుంటున్నట్లుగా ఇలాంటి చర్యలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. దేవాలయాలపై దాడులు, అప్రతిష్ఠ కలిగించే చర్యలు పెరుగుతున్నాయని, ఇవి హిందూ సమాజాన్ని తీవ్రంగా కలిచివేస్తున్నాయని చెప్పారు. ఒకవేళ ఈ ఆలయాన్ని కూల్చివేయాలని ప్రయత్నిస్తే, పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఈ వివాదానికి పరిష్కారం చూపాలని, భక్తుల మనో భావాలను గౌరవించి ఆలయాన్ని అప్రయోజకంగా కూల్చకుండా సంరక్షించాలని కోరారు.

# పథకాల పంపిణీలో సొంత డబ్బా ఎందుకు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డి



**తిరుమలగిరి, విశాలభారతి:**
కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, కాని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

ప్రభుత్వ కార్యక్రమంలో గత ప్రభుత్వ సొంత డబ్బా కొట్టడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గం ఎస్సారెస్పీ కాలువలు తవ్వకాలు జరిగాయని, కాలువల ద్వారా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గోదావరి జలాలు విడుదల చేశాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టు కట్టారని, కాలువలు తవ్వారని తెలిపారు. కనీసం ఎస్సారెస్పీ కాలువలకు మట్టి కూడా తీయలేదని ఆరోపించారు. మీ హయాంలో రుద్రమదేవి చెరువును రిజర్వాయర్ గా మారుస్తామని చెప్పి పట్టించుకోలేదని ఆరోపించారు. గత పది సంవత్సరాలు కుటుంబ పాలన అరాచక పాలన సాగిందని ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక, భూమా ఫియా సాగిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డుల లబ్ధిదారుల అందరికీ సన్న బియ్యం ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కిందన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ, కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదాన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర.ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో బి ఆర్ ఎస్ నాయకులను తిరగనివ్వరని హెచ్చరించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ఎందుకు చూపడం లేదు

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**తిరుమలగిరి, విశాలభారతి:**
గురువారం నాడు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి పార్టీ కుల జన గణన చేపట్టాలని పార్లమెంటు సాక్షిగా అనేక సందర్భాల్లో డిమాండ్ చేసిందని కాంగ్రెస్ పార్టీ కులగణ న చేపడితే బీజేపీ పార్టీ సభ్యుల మద్దతు ఇస్తామని ప్రకటించిన ఆ పార్టీ నేడు ఎందుకు కులగణన లో జాప్యం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణ న చేపట్టి శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపి నాలుగు నెలలు పూర్తి అయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఎందుకు జాప్యం చేస్తుందని, అంటే బిజెపి పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ అని అర్థమవుతుందని ఇది దేశ వ్యాప్తంగా బీసీ జనులు అర్థం చేసుకోవాలని ముఖ్యంగా తెలంగాణ ప్రజలు అర్థం చేసుకొని ఆ పార్టీ పట్ల ఎలాంటి వైఖరి అవలంబించాలో బిసి జనులు అర్థం చేసుకొని ఆ పార్టీకి తగిన గుణపాఠం నేర్పాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బిజెపి ఎంపీలు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని బీసీ రిజర్వేషన్ పట్ల మీ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియజేయాలని మీరు బీసీలకు అనుకూలమా లేక వ్యతిరేకమా అన్న విషయాన్ని మీరు ప్రకటిస్తే తదనంతరం కార్యక్రమాన్ని తెలంగాణ బీసీలు నిర్ణయించుకుంటారని, ఇవాళ దేశాన్ని పరిపాలిస్తుంది గుజరాతీయులు కాబట్టి గుజరాతీయులు ఉత్తర భారత దేశానికి చెందినవారు కాబట్టి దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు అన్న విషయాన్ని అందరూ అవగతం చేసుకోవాలని, నరేంద్ర మోడీ మొదలుకొని నీరవ్ మోడీ వరకు అందరూ గుజరాతీయులే దేశాన్ని పరిపాలిస్తున్నారు కాబట్టి దక్షిణ భారతదేశ%శీ% పట్ల ముఖ్యంగా తెలంగాణ ప్రజల పట్ల కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. సమావేశానికి బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బండారి కిరణ్ అధ్యక్షత వహించగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి ఎక్బాల్ మండల సిపిఐ కార్యదర్శి ఫయీజ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు మల్లయ్య మనోజ్ పాల్గొన్నారు

# ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రక్ష కిట్ల పంపిణీ

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో ఎక్సైజ్ శాఖ రామన్నపేట సర్కిల్ ఎక్సైజ్ సిఐ అధ్యక్షన జరిగిన బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం ఈత చెట్లు నాటారూ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాటిచెట్టు ఎక్కే వారు చెట్టు ఎక్కే,దిగే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే నీతో పాటు మీ కుటుంబం ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ సింగల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, మోగుదాల రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ గీత సహకార సంఘం అధ్యక్షుడు ఎర్ర జంగయ్య గౌడ్,నాయకులు బొడిగె ఆనంద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రం విక్రమ్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.